# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం । 27 । మార్చి । 2024 । పేజీలు : 8




## ధాన్యం కనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



2 లో



రాజకీయ బల ప్రదర్శనలో పోటా పోటీ బండ్లు

నిలిచిన ట్రాఫిక్.. ప్రజల ఇబ్బందులు



# కొమ్మాలకు కదిలిన రాజకీయ ప్రభలు



నర్సంపేట :మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని పలు గ్రామాల నుండి అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, బీఆర్ ఎస్,వామ పక్షాల పార్టీల ప్రభ బండ్లతో ఆయా పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, భక్తులతో మంగళవారం ఉదయం నుంచే కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతర కు బయలు దేరాయి. ఆయా పార్టీ ల నాయకులు ప్రభ బండ్లను ప్రారంభించారు.

### కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

పరకాల నియోజకవర్గం గీసుకొండ గ్రామంలోని శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుండి ఏర్పాటు చేసిన మిగతా 2లో..

## కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



7 లో

# కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజల సంక్షేమం

బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతి పార్టీ కార్యకర్త కృషి చేయాలి

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే, భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ

భారత్ జోడో యాత్ర ద్వారా ప్రతి ఒక్కరి సమస్యపై రాహుల్ దృష్టి

గోవిందరావుపేట, మార్చి 26 (మేజర్ న్యూస్ సూర్య): కాంగ్రెస్ పార్టీతోనే దేశ సంక్షేమం సాధ్యమవుతుందని, కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ ఏనని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని కాకతీయ కమ్మ సేవా సంఘంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ



అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా అట్టి సమావేశానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, మహబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విచ్చేశారు. ఈ సందర్భంగా సీతక్క మిగతా 2లో..

# శ్రీ నాగులమ్మకు తొలి పూజ మండే మెలుగుట



## శ్రీ నాగులమ్మకు ఆదివాసీ పూజారుల ప్రత్యేక పూజలు

ఏటూరునాగారం. మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య: మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి సుంకు పండగ లో భాగం గా ఆదివాసీ పూజారులు,వడ్డెలు మండే మెలుగుట కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు.కార్యక్రమం లో భాగం గా మంగళవారం ఉదయం పాలాయిగూడెం లో ఉన్న గోదావరి నది లో ప్రత్యేక పూజలు చేసిన ఆదివాసి మహిళలు నీళ్ల బిందెలు తో గోదావరి జలాలు తీసుకొచ్చి అమ్మవారికి సంబందించిన అడారాలను ,గంటలను ,మువ్వలను,అకుం కొమ్ములు,గజ్జెలను శుద్ధి చేశారు.అలాగే అమ్మవారికి సంబంధించిన గద్దె లను పుట్ట మట్టితో అలికి పసుపు కుంకుమ లతో అలంకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణం లో





ఉన్న సమ్మక్క సారక్క ,పగిడిద్దరాజు,ఘడికమారాజు,ఎర్రమ్మ,కంఖ నాగుల గద్దెల వద్ద పూజారులు ,వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రి 3గంటల సమయం లో మండే మెలుగుట కార్యక్రమాన్ని ఆదివాసీ సంప్రదాయ బద్దం గా, నిర్వహించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామిజీ ఆధ్వర్యం లో నిర్వహించగా,పూజారులు ,వడ్డెలు బాడిశ నాగరమేష్,మడకం లక్ష్మయ్య,సోడి సత్యం ,మూయబోయిన శివ,కుర్సం పుల్లయ్య,ఈసం సమ్మక్క,కోర్స శ్రీకాంత్,చౌలం భవానీ,కట్టం సమ్మక్క,తుర్స చిన్నాబ్బాయి,సోడి శ్రీను,ఇర్ప రామకృష్ణ,కొమరం ధనలక్ష్మి,కొమరం పాపరావు,ఆదివాసీ కుల పెద్దలు కుర్సం విష్ణు మూర్తి,మడకం రాజేశ్వర్ రావు,కోర్స ముసలయ్య,కారం సాంబయ్య,మడకం రమేష్,కుర్సం నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో గిరిజనులకు చెరువులపై హక్కు కల్పిస్తూ మత్స్య సంపదను పెంపొందించాలి

**ఐటీడీఏ పీవో కు వినతిపత్రం అందించిన ‘ గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు : సిద్దబోయిన సురేందర్**

ఏటూరునాగారం. మార్చి 26. మేజర్ న్యూస్ సూర్య: ఏజెన్సీలో చెరువులు, కుంటలు, జలాశయాలపై పూర్తి హక్కు గిరిజనులకు కల్పిస్తూ, మత్స్య సంపదను పెంపొందించాలని పి ఓ ఐ టి డి ఏ కి సిద్దబోయిన సురేందర్ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం రోజున ఏటూరునాగారం ఐటిడిఏ ఆవరణలో ములుగు జిల్లా 9 మండలాల గిరిజన మత్స్య సంఘలా అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసుకొని జిల్లా గిరిజన మత్స్య కారుల సంఘాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. సురేందర్ మాట్లాడుతూ ఏజెన్సీ లో మత్స్య సంపదను అభివృద్ధి చేయడానికి పుష్కలమైన వాగులు, వంకలు, చెరువులు, కుంటలు మరియు జలా శయాలు ఉన్నాయన్నారు. మత్స్య సంపదను వృద్ధి చేయడం వలన నిరుద్యోగ యువతీ, యువకులకు, ఉపాధి అవకాశాలు అందుతాయాన్నారు. గిరిజన మహిళా మార్కెటింగ్ సంఘాలను ఏర్పాటు చేసి వివిధ రకాల చేపల వంటకాల కొరకు శిక్షణ ఇప్పించాలని పి. ఓ.ని కోరారు. ఐటిడిఏ ద్వారా గిరిజన మత్స్య కారులకు 1,వలలు, 2, సైకిల్ మోటార్లు, 3 , పడవలు, 4, సీతల యంత్రాలు, 5, మార్కెటింగ్ షెడ్స్, 6, మత్స్య కారుల కమిటీ భవనాలు తదితర అంశాలను ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేయాలనీ పి.ఓ.ని కోరారు. నూతనంగా ఏర్పడిన కమిటీ లో ఉపాధ్యక్షులుగా : ఎట్టి పాపారావు,.. ప్రధాన కార్యదర్శి గా : ఆలం భాస్కర్..., సహాయ కార్యదర్శి గా : వజ్జ నరేందర్...,



కోశాధికారి గా : సొర్లం ఆదినారాయణ. ఆర్గనైగింగ్ సభ్యులుగా : పెరుమాండ్ల సుధాకర్, మడప శ్రీనివాస్, వజ్జ సాంబయ్య, ఈసం జనార్దన్, కొమురం చంద్రయ్య, ఇర్ప కృష్ణారావు, చర్ప శ్రవణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పత్రికా ముఖం గా తెలియ జేశారు.



## అరూరిని కలిసిన బీజేపీ శ్రేణులు



పరకాల , మార్చి 26, సూర్య న్యూస్: వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ ను మంగళవారం హనుమకొండలోని వారి నివాసంలో పరకాల నియోజకవర్గం నడికూడ మండలం పరిధిలోని పలు గ్రామాల బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల పార్టీ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, దివాకర్,కోటి, తిరుపతి రెడ్డి, రాజయ్య,మల్లారెడ్డి, సురేష్, ప్రవీణ్,మహేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసి మానవత్వం చాటిన జర్నలిస్ట్ రాజేశ్



ఏటూరునాగారం మార్చి 26 మేజర్ న్యూస్ సూర్య. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన నవ్య అనే డెలివరీ పెషేంట్ కి డెలివరీ సమయంలో ఏ పాజిటివ్ రక్తం అవసరం అని తెలుసుకున్న మండల కేంద్రానికి జర్నలిస్ట్ కుదురుపాక రాజేశ్ వెంటనే స్పందించి ఏటూరునాగారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి కి వచ్చి రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు. కాగా రాజేశ్ ఇప్పటి వరకు 15 సార్లు రక్త దానం చేయడంతో ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేశారు.అత్యవసర సమయంలో రక్త దానం చేయడానికి జర్నలిస్ట్ ల పక్షాన ఎల్లప్పుడూ ముందు ఉంటామని రాజేశ్ అన్నారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, కుదురుపాక ప్రవీణ్, కర్రీ రవికుమార్, తుమ్మ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలు చౌహాన్‌కి పితృ వియోగం

### నివాళులు అర్పించిన ప్రముఖులు



డోర్నకల్(సీరోల్) మార్చ్ 26: మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని తాళ్ల సంకీస గ్రామానికి చెందిన జిల్లా నాయకులు మూడ్ బాలుచౌహాన్ గారి తండ్రి లక్ష్మణ్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతు నేడు మరణించారు.వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కవిత,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తేజవత్.బెల్లయ్య నాయక్,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు.రవినాయక్ యానాల.గంగాధర్ రెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారవత్. వెంకన్న,జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ కురవి మండల అధ్యక్షుడు బాణోత్ రాము, బిసి సెల్ కురవి మండల అధ్యక్షుడు పెద్దబోయిన శ్రీశైలం యాదవ్,చింటూ తదితరులు

## భవన నిర్మాణ దారులు నిబంధనలు పాటించండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### భవన నిర్మాణ అనుమతుల జారీ కోసం క్షేత్రస్థాయి పరిశీలన



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య): భవన నిర్మాణదారులు నిబంధనలు పాటించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు.భవన నిర్మాణదారులు అనుమతుల జారీ కోసం దరఖాస్తులు చేసిన నేపథ్యంలో వాస్తవికతను మంగళవారం కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నగర పరిధిలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ ప్రాంతం ఉర్సు గుట్ట సమీపంలో, వాల్ మార్ట్ సమీపంలో, ఓల్ బీట్ బజార్ ప్రాంతాల్లో పర్యటించి భవనాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. నిబంధనలు పాటించిన నిర్మాణాలకు మాత్రమే అనుమతులు జారీ చేస్తామని, మునిసిపల్ చట్టం -2019 ప్రకారం ఎలాంటి డివియేషన్ లేకుండా నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా. రాజేష్, టి పి ఓ లు సుష్మ, బషీర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ఏకగ్రీవ ఎన్నిక



మహబూబాబాద్, రూరల్, మార్చి 26, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిణి అలివేలు, అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలో పురపాలక సంఘం ఒకటో వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ పదవికి ప్రతిపాదించగా కౌన్సిలర్స్ ఎస్. సోమయ్య బలపరిచారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి అలివేలు వైస్ చైర్మన్ గా ఎన్నికయిన మార్నేని వెంకన్న ను ప్రమాణ శ్రీకారం చేపించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిగిన ఈ ఎన్నికలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ నుండి 20, మంది, కాంగ్రెస్ నుండి 10, మంది, సిపిఎం నుండి, 2, ఇండిపెండెంట్ 2 కౌన్సిలర్స్ పాల్గొన్నారు.



# ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రతలు పాటిద్దాం



### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి. కళావతి బాయి

మహబూబాబాద్, రూరల్, మార్చి26, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నాదున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి. కళావతి బాయి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. లక్షణాలు: వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు.ప్రథమ చికిత్స: వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.జాగ్రత్తలు: వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు. గమనిక: ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిళ్ళ శ్రీనుబాబు

కాటారం, మార్చ్ 26, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రంలోని గంట సమత ,తోట సమ్మయ్య, అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బయ్యారం గ్రామంలో మృతి చెందిన రాంబయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. శీను బాబు వెంట మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి రమేష్, చీమల రాజు, రాజ్ వీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నీటి లీకేజీలు అరికట్టడానికి చర్యలు చేపట్టాలి



### బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

### నీటి సరఫరా తీరు పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 26 మేజర్ న్యూస్ (సూర్య)నీటి లీకేజీ లు అరికట్టడానికి చర్యలు చేపట్టాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ప్రధాన కార్యాలయం లో వేసవి లో నీటి ఎద్దడి ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో కమీషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ చివరి ప్రాంతం వరకు నీటి సరఫరా జరగాలని, ట్రయల్ అండ్ ఎర్రర్ లో భాగం గా సమస్య పరిష్కరించాలని,కొత్త ప్రాంతాల్లో నీటి సరఫరా కు వాల్వ్ ల బిగింపు జరగాలని అన్నారు. లీకేజీలు ఏర్పడడానికి కారణాలు ఏమిటని అడుగగా అందుకు అధికారులు బదులిస్తూ నీటి (ప్రెస్సర్ )ఒత్తిడి తో పాటు పాత లైన్లు, వివిధ అవసరాలకోసం రోడ్ లు తవ్వడం వల్ల ప్రదానం గా ఏర్పడుతున్నాయని తెలిపారు. నీటి సరఫరా లో అవాంతరాలు ఏర్పడితే ముందస్తుగా ప్రత్యామ్యాయ ఏర్పాట్లతో సిద్ధం గా ఉండాలని కమీషనర్ అన్నారు.బల్దియా వ్యాప్తం గా హన్మకొండ పరిధిలో 25, వరంగల్ పరిధిలో 25 ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో 50 చలి వెంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. డివిజన్ ల వారిగా తయారు చేసిన మైక్రో ప్లాన్ పై కమీషనర్ సమీక్ష నిర్వహించారు.బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో నీటి సరఫరా పరం గా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, చేతి పంపులు, బోర్ల మరమ్మతులకు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారి చే కొనసాగాలని, నగర వ్యాప్తం గా నీటి సరఫరా సమస్య గల ప్రాంతాలలో నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఈ ఈ లు బి ఎల్ శ్రీనివాస రావు రాజయ్య సంజయ్ కుమార్ శ్రీనివాస్ డి ఈ లు సారంగం రవికుమార్ రవి కిరణ్ రంగా రావు ఏ ఈ లు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి

# మొక్కులు చెల్లించుకున్న భక్తులు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన తహసిల్దార్ ఫణికుమార్,

### ఎస్ఐ గూడ అరుణ్ కుమార్

### ప్రభ బండ్లతో జాతరకు తరలివచ్చిన భక్తులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కోనాపురం గ్రామంలోని గుట్టపై జరిగే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతరకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాలపై తరలివచ్చారు. జాతరలో వివిధ గ్రామాల నుండి రాజకీయ ప్రభ బండ్లతో వచ్చి గుట్ట చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ద్విచక్ర వాహనంపై ఏర్పాటు చేసిన ప్రభ బండి ఆకర్షణగా నిలిచింది. చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్, ఎస్ఐ గూడ అరుణ్ కుమార్, గిర్ధావర్ స్వామిలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో ఆలయ కమిటీ నిర్వాహకులు తహసిల్దార్ ఫణికుమార్, ఎస్ఐ అరుణ్ కుమార్, గిర్ధావర్ స్వామి



లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. భక్తుల రాకతో కోనాపురం గ్రామంలోని గుట్ట వద్ద జాతరలో సందడి వాతావరణం కనిపించింది.





## ఎన్నటికీ మరువలేనిదే స్నేహబంధం

### మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

### చిన్ననాటి స్నేహితులు పదవ తరగతి బ్యాచ్

### 14000 రూ ఆర్థిక సహాయం



ఇనుగుర్తి మార్చ్ 26 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆవుల వీరన్న ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగినది. మృతుని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో తన తోటి ఇనుగుర్తి జడ్పీ హైస్కూల్ పదవ తరగతి బ్యాచ్ 2002-2003 స్నేహితులు తమ వంతు సహాయంగా వీరన్న కుటుంబానికి 14 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర రజనీకాంత్, సట్ల వెంకన్న, దేవులపల్లి సునీల్, మల్లెపాక రమేష్, బొల్ల అశోక్, మాలోత్ రమేష్, పసునూరి రమేష్ , జాటోత్ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ



కాటారం, మార్చ్ 26, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో తోట సమ్మయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్ట మధుకర్ వెంట యూత్ నాయకులు చీమల వంశీ, బాపు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బహిష్కరించడానికి

## త్రీవంగా ఖండిస్తున్నాం

### తాళ్ల రవి ముదిరాజ్



పరకాల ,మార్చి 26, సూర్య న్యూస్: సిద్దిపేట జిల్లా అక్బర్ పేట, భూంపేట మండలం ఖాజీపూర్ గ్రామంలోని ముదిరాజ్ లను గ్రామ పెద్దలు బహిష్కరించడం సరైనది కాదని, ముదిరాజ్ అంటే ఇంత చిన్న చూపా అని ముదిరాజ్ లను బహిష్కరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మెపా సభ్యులు తాళ్ళ రవి ముదిరాజ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఖాజీపూర్ గ్రామంలోని ముదిరాజ్ లను బహిష్కరించడమే కాకుండా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేసుకోవద్దని అనడం విడ్డూరంగా, హాస్యస్పదంగా ఉందని తెలిపారు. గ్రామంలోని కిరాణాలలో నిత్యవసర వస్తువులు ఇవ్వద్దని,నాయి బ్రాహ్మణులు కటింగ్, గడ్డం చేయవద్దని రజకులు బట్టలు ఉతకవద్దని ఎవరైనా చనిపోతే చావు డప్పు కొట్టవద్దని,వీటిని అతిక్రమించితే 5 వేల జరిమానా అని గ్రామ పెద్దలు జారీ చేయడం పట్ల తీవ్రంగా ఆగ్రహించారు. ముదిరాజులకెందుకు కులవృత్తి వర్తించదని,చెరువులో చేప పిల్లలను వేసి రాత్రింబవళ్లు కంటికి రెప్పలా కాపాడుతూ చేపలను సంరక్షించుకుంటూ, చేపలను అమ్ముకోవడమే ముదిరాజ్ లకు జీవనోపాధి అని ఖాజీపూర్ గ్రామ పెద్దలు ముదిరాజ్ లకు ఎవరు సాయం చేయవద్దని అనడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజ్ కులస్తులు సిద్దిపేట కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.ముదిరాజ్ లకు న్యాయం జరగకపోతే మెపా ఆధ్వర్యంలో ముదిరాజ్ లకు అండదండగా ఉంటూ,వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య): త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరుపి. ప్రావీణ్య పేర్కొన్నారు .మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసి వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని106 వరంగల్ తూర్పు,107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు809 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 4338 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని, అందులో 1072 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1082 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2184 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 25% అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ర్యాండమైజేషన్



ద్వారా నియమించిన వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ డీఈఓ, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ , కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్ఐసి అధికారి అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 26, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ అధికారుల మొదటి దశ ర్యాం డమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలులో వివిధ శాఖల అధికారులతో మొదటి దశ ర్యాండ మైజేషన్ ప్రక్రియ పై మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది కేటాయింపు వివరాలతో పాటు, వారికి మొదటి దశ శిక్షణ కార్యక్రమం పై చర్చించారు. ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మార్చి 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో హనుమకొండలోని కేడీసీలో, పరకాల లోని పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, డి ఆర్ వో వై వి గణేష్, ఎన్ఐసి డి ఐ ఓ విజయ్ కుమార్, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, డిఐఈఓ గోపాల్, ఈడియం శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ




ములుగు, సూర్యప్రతినిధి మార్చి 26 (మేజర్ న్యూస్) : వేసవి కాలంలో గ్రామాలలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో త్రాగునీటి పై సమీక్ష సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల వారిగా జనాభా, నీటి నిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్, హ్యాండ్ పంప్స్, వాటి పనితీరు గురించి అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ పంప్స్ ను మరమ్మత్తులు చేసి వెంటనే ఉపయోగంలోకి తేవాలని సూచించారు. వేసవికాలంలో త్రాగునీటి విషయంలో అధికారులు వాటర్ రిజిస్టర్ ను నిర్వహించాలని గ్రామంలో నూతనంగా మంజూరు ఐనా పనులు మరమ్మతులు చేసిన పనుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. నీటి ఎద్దడి సమస్య ఉన్నా గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి



నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో త్రాగునీటి సమ స్య తలెత్తకుండా చూడాలని రాబో యే మూడు నెలలలో గ్రామాల లోని ప్రజలకు ఏలాంటి ఇబ్బందు లు లేకుండా త్రాగునీరు అందించా లని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ఎన్పిడీసీఎల్ డిఈ నాగేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ మల్లేశం, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# భూమి ఆక్రమించిన కేసులో ఒకరికి జైలు శిక్ష, జరిమానా

మరిపెడ,మార్చి 26,మేజర్ న్యూస్(సూర్య): అక్రమంగా భూమి అక్రమించిన కేసులో ఒకరికి జైలు శిక్ష జరిమానాధించినట్లు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత విధించారు అని మరిపెడ ఎస్సై తహేర్ బాబా మంగళవారం తెలిపారు. 2014 సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన బండి వేణు టి/సత్యమూర్తి సర్వేనెంబర్ 469 లో 150 గజాల భూమి ఇంటి నిర్మాణం చేస్తూ ఉండగా మాచర్ల ఎలమంచమ్మ ఠీ% వెంకయ్య అను ఆమె అడ్డుకోగా బండి వేణు 2014 మరిపెడ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై ఆర్.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు.కేసు విచారణ అనంతరం కోర్టులో చార్జిసీటు దాఖలు చేశారు. సాక్షాదారులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ కేసును వాదించారు. పూర్వాపరాలను పరిశీలించిన జడ్జి మట్ట సరిత, నాచెర్ల ఎలమంచమ్మకి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూర్ డిఎస్పి సురేష్, సిఐ హాథిరామ్, ఎస్సై తహేర్ బాబా వారిని అభినందించారు.

# గ్రామాలను సందర్శించిన ఎంపీడీఓ





పరకాల, సూర్య 26, సూర్య న్యూస్: పరకాల మండల పరిధిలోని కామారెడ్డిపల్లి, పోచారం,వెల్లంపల్లి గ్రామాలను మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ తో కలిసి సందర్శించారు. నర్సరీ లలో ఇంకా కొన్ని బ్యాగులు ఖాళీ గా ఉన్నందున వెంటనే నారు తెచ్చి నాటాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్ లను ఆదేశించారు.కామారెడ్డి పల్లి అంగన్వాడీ సెంటర్ తనఖీ చేయగా సెంటర్ కు మిషన్ భగీరథ కనెక్షన్ లేదని టీచర్ తెలుపగా వెంటనే ఆర్.డబ్ల్యు.యస్ ఏ.ఈ తో మాట్లాడి కనెక్షన్ ఇవ్వాలని సూచించారు.అనంతరం కామారెడ్డిపల్లి యస్.సి కాలనీ లో నీటి ఎద్దడి నివారణకు ప్రజల ప్రజలతో మాట్లాడడం జరిగింది. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజకుమారి, ఆర్ డబ్ల్యు యస్ ఏఈ రమణ, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, వాచర్ లు పాల్గొన్నారు.



# గీత వృత్తి రక్షణకై గౌడ జాతి ఏకం కావాలి



## మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పిలుపు

నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): గీత వృత్తి రక్షణ కోసం గౌడ సంఘాలన్ని ఏకం కావాలని అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ జరిగిన సమావేశంలో ఆయన ఈ సందర్భంగాఛ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో పాలకులు తమ ఓట్ల కోసం ఎక్స్ గ్రేషియా, ప్రమాద జీవిత బీమా, సేఫ్టీ మోకులు, మోపెడ్ లు ఇస్తామని వాగ్దానాలు చేసి గద్దె నెక్కాక మరచిపోతున్నారన్నారు.రెక్కాడితే డొక్కాడని గీత కార్మికుల తల రాత పాలకుల నిర్లక్ష్యం కారణం గా మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ప్రమాదకరమని తెలిసిన కుటుంబ జీవనం కొరకు కుల వృత్తిని గీత కార్మికులు నిర్వహించిడం జరుగుతుందన్నారు.దీనికి తోడు పాలకుల స్వార్థం కోసం గ్రామ, గ్రామాన, వీధి, వీధిలో బెల్ట్ షాపులను ప్రోత్సాహించడంతో గీత కార్మికుల పరిస్థితులు దుర్భరంగామారాయన్నారు.రాజకీయంగా అన్ని పార్టీలలో మన గౌడ కులస్థులు ఉన్నా, ఓట్లేసే యంత్రాలుగా ఉపయోగించు కుంటున్నారని, శాసించే స్థాయిలో అవకాశాలు కల్పించక అణచివేస్తున్నారని ఆరోపించారు.రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్థులు, సంఘాలు ఎక మైనప్పుడే పాలకులు భయపడే పరిస్థితి ఏర్పడుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ మోకులు, మోపెడ్ లను వెంటనే గీత కార్మికులకు అందించాలని, ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు మంజూరు చేయాలని, గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిర్వహణ కోసం 5 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోడిశాల సదా నందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్, మండల నాయకులు గంప రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్ మార్చ్ 26 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి పాలకుర్తి నియోజకవర్గంలోని, రవాణా బీసీ సంక్షేమం సమస్యలపై పార్లమెంట్ ఎలక్షన్లో అనుసరించాల్సిన చర్యలపై చర్చించినారు.

## కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 26 ,మేజర్ న్యూస్: బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మంగళవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. కేసీఆర్ కు పుష్ప గుచ్చం అందజేసి తనపై నమ్మకంతో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించాలని మాజీ సీఎం,బి.అర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ డాక్టర్ కడియం కావ్యను ఆశీర్వదించారు

## కొమ్మాల జాతరకు తరలిన రాజకీయ ప్రభ బండ్లు...!



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన రాజకీయ ప్రభ బండ్లు కొమ్మాల జాతరకు తరలి వెళ్లాయి. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కొమ్మాలలో జరిగే శ్రీలక్ష్మి నరసింహస్వామి జాతరకు మంగళవారం గ్రామాలలోని రాజకీయ పార్టీల నాయకులు ప్రభ బండ్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని డీజే చప్పుల్ల నడుమ నృత్యాలు చేసుకుంటూ కొమ్మాల జాతరకు తరలిపోయారు. రాజకీయ ప్రభ బండ్లతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామికి మొక్కులు చెల్లించుకుని తిరుగుపయనమయ్యారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మరియు పోరిక బలరాం నాయక్**





ఏటూరునాగారం. మార్చి.26. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని మంగళవారం రోజున మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క,మాజీ కేంద్ర మంత్రి వర్యులు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఈ సందర్భంగా మంత్రి వర్యులు సీతక్క బలరాం నాయక్ మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు.



రంజాన్ మాసంలో ఆచరించే ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అల్లాను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు గ్రామ,మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు వేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 26 ,మేజర్ న్యూస్: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున తప్పకుండా ఓటు వేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ములుగు రోడ్డు సమీపంలోని ఎల్.బీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్-2024ను మంగళవారం నిర్వహించారు. అదేవిధంగా స్వీప్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో ఓటర్లు ఓటును వినియోగించుకునేలా జిల్లా వ్యాప్తంగా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు చైతన్య కార్యక్రమాల ద్వారా ఎన్నికలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో ను సులువుగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఎన్నికల్లో యువ ఓటర్లు తప్పకుండా ఓటు వేయాలని సూచించారు. ఓటర్లకు సమీపంలోనే పోలింగ్ కేంద్రాలనే ఏర్పాటు చేసి ఓటు హక్కును వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుందన్నారు. మే 13న తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున ఓటర్లు తప్పకుండ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. యువ ఓటర్లు 18 ఏళ్లు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయడంలో బాధ్యత తీసుకోవాలన్నారు. ఒక్కో యువ ఓటరు కనీసం పదిమందిని ఓటర్లుగా నమోదు చేయించేలా కృషి చేయాలన్నారు. ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు ను వేయడం బాధ్యత అని పేర్కొన్నారు. పోలింగ్ జరిగే తేదీన తప్పకుండా ఓటు వేసే విధంగా ఓటర్లను యువ ఓటర్లు చైతన్యం తీసుకురావాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ఓటర్లు ఎన్నికలలో తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా మాట్లాడుతూ మాక్ పార్లమెంట్ నిర్వహించడం వలన విద్యార్థులు, యువత ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. నవీన్ కుమార్ మాట్లాడుతూ శాస్త్ర పరమైన దేశ పురోగతి గురించి ప్రసంగించారు. జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు మాట్లాడుతూ ఓటరు చైతన్యంతో ఎన్నికలలో ఓటును వేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని అన్నారు. ఓటు అనేది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పార్లమెంటును నిర్వహించారు. స్వీప్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎల్బీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి.హెచ్. రావు, స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి రమాకాంత్, కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






